


కూష్మాండ దుర్గ అలంకారంలో భ్రమరాంబదేవి



దేవీ వైభవం

- కూష్మాండ దుర్గగా భ్రమరాంబికా మాత
- కైలాస వాహనంపై విహరించిన శివపార్వతులు
- శ్రీగిరిలో వైభవంగా దసరా ఉత్సవాలు

శ్రీశైలం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం మహాక్షేత్రంలో దేవీ శరన్నవ రాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు గురువారం భ్రమరాంబికా దేవి కూష్మాండ దుర్గగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచి భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారికి అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. అదేవిధంగా కుమారిపూజను నిర్వహించారు. రెండు నుంచి పదేళ్ల లోపు బాలికలకు పూలు, పండ్లు, నూతన వస్త్రాలను సమర్పించారు. దేవీ అవతారాల్లో కూష్మాండ దుర్గ సాత్విక రూపంలో సింహవాహనాన్ని అధిష్ఠించి ఎనిమిది చేతులతో దర్శనమిస్తారు. కుడివైపు పద్మం, ధనస్సు, బాణం, కమండలం, ఎడమవైపు చక్రం, గద, జపమాల, అమృత కలశాన్ని చేపట్టి అమ్మవారు దర్శనమిచ్చారు. కూష్మాండ దుర్గ అలంకరణలో అమ్మవారిని పూజించడంతో సర్వ రోగాలు తొలగిపోయి ఆరోగ్యం, ఆయుష్షు, యశస్సు వృద్ధి చెందుతాయని భక్తుల విశ్వాసం. అదేవిధంగా సాయంత్రం భ్రమరాంబ మల్లికార్జున స్వామివారు కైలాస వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణం లోని అలంకార మండపంలో అర్చకులు కూష్మాండ దుర్గ సమేతుడైన మల్లన్న స్వామికి అర్చనలు, ప్రత్యేక హారతులు నిర్వహించారు.





క్షేత్ర వీధుల్లో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. కైలాస వాహనంపై శివపార్వతులు విహరిస్తూ గంగాధర మండపం నుంచి నంది మండపం, బయలు వీరభద్రస్వామి ఆలయం వరకు భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామోత్సవం ఎదుట కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కోయ నృత్యం, కన్నడ జానపద, నాదస్వరం, కేరళ చండీ, ఢమరుకం, కోలాటం, రాజభటుల వేషాలు, అమ్మవారి వేషం, డోలు విన్యాసం, వివిధ కళారూపాలు భక్తులను అలరించాయి. ఈ ఉత్సవాన్ని ఆలయ ఈవో ఎం.శ్రీనివాస రావు పర్యవేక్షించారు. ఇదిలా ఉండగా ఆలయ దక్షిణమాడ వీధిలోని నిత్య కళారాధన వేదిక వద్ద సాయంత్రం ఒంగోలుకు చెందిన పొన్నూరు వెంకట శ్రీనివాసులు ఆధ్యాత్మిక ప్రవచనం, వై.జయకృష్ణభాగవతార్ హరికథా కాలక్షేపం నిర్వహించారు.

నేడు స్కందమాతగా అమ్మవారు

దసరా ఉత్సవాల్లో భాగంగా ఐదోరోజు శుక్రవారం భ్రమరాంబికా దేవి స్కందమాత అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారు. సాయంత్రం స్వామి, అమ్మవారికి శేష వాహనసేవ నిర్వహిస్తారు.



క్షేత్ర వీధుల్లో గ్రామోత్సవం



కోలాటం ఆడుతున్న మహిళలు

జగన్ అసెంబ్లీకి రావాలి

- కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



కర్నూలు అర్బన్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): పులివెందుల ఎమ్మెల్యే, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అవినీతి కేసుల్లో 16 నెలలు జైలు జీవితం గడిపిన జగన్ ఇప్పుడు పుష్కరోత్సవం జరుపుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించే దిశగా ఆయన వ్యాఖ్యలు చేయడాన్ని ప్రజలు అసహించుకుంటున్నారన్నారు. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలన్నారు. రాబోయే రోజుల్లో పులివెందుల నుంచి కూడా ఎమ్మెల్యేగా గెలవలేని పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన, అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ చౌకబారు రాజకీయాలకు పాల్పడుతోందన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

కలెక్టర్ డాక్టర్ సిరి



చెత్త శుభ్రం చేస్తున్న కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉండగలమని కలెక్టర్ డాక్టర్ సిరి అన్నారు. గురువారం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వచ్ఛతా హీసేవ' కార్యక్రమంలో ఆమె పాల్గొని చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేశారు. ఇళ్లతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. చెత్తను కాలువల్లోను, రోడ్డ పక్కన వేయకుండ పారిశుధ్య కార్మికులు ఇంటివద్దకు వచ్చినప్పుడు చెత్తను అందజేయాలన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులతో మాట్లాడి ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో కమిషనర్ పి.విశ్వనాథ్, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్‌రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వరరెడ్డి, మెప్మా సీఎంఎం భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారీగా తగ్గిన ఉల్లి

- దిగిరానంటున్న ధర



కర్నూలు అగ్రికల్చర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పది రోజులుగా కర్నూలు మార్కెట్ యార్డులో భారీగా వచ్చిన నిల్వలు ప్రస్తుతం తగ్గుముఖం పడుతున్నాయి. సోమవారం నుంచి మార్క్‌ఫెడ్ అధికారులు ఉల్లిని కొనుగోలు చేయడం లేదు. దీంతో కర్నూలు యార్డుకు రైతులు దిగుబడులను నామ మాత్రంగానే అమ్మకానికి తీసుకొస్తున్నారు. గురువారం కర్నూలు మార్కెట్ యార్డుకు 2,082 క్వింటాళ్ల ఉల్లిని మాత్రమే అమ్మకానికి తీసుకువచ్చారు. క్వింటా గరిష్ఠ ధర రూ.1,158, మధ్యస్థ ధర రూ.530, కనిష్ఠంగా రూ.111 మాత్రమే రైతుకు దక్కింది. రైతుల నుంచి తెచ్చిన ఉల్లిని వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. మరో వైపు వేరుశనగ గరిష్ఠ ధర రూ.6,899 మధ్యస్థ ధర రూ.5,929, కనిష్ఠంగా రూ.3,402 దక్కింది.

మాల్స్.. డేంజర్ బెల్స్..!

- ప్రజల ప్రాణాలకు రక్షణ ఏదీ..?
- ఫైర్ సేఫ్టీ చర్యలు పట్టించుకోని వస్త్ర దుకాణాలు
- నిబంధనలకు విరుద్ధంగా వస్త్రాలయం
- పట్టించుకోని నగర పాలక అధికారులు



నూతనంగా ప్రారంభించిన వస్త్రాలయ దుకాణం

కర్నూలు, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం నగరంలోని ఈ ఏడాది జనవరి 24న సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. రూ.కోట్లు విలువైన వస్త్రాలు, ఇతర సామగ్రి అగ్నికి దగ్ధమయ్యాయి. వేకువజామున ప్రమాదం జరగడంతో ఆస్తి నష్టం తప్పా ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అదే ప్రమాదం సాయంత్రం జరిగి ఉంటే..? ఊహించుకోవడానికే భయమేస్తుంది. కర్నూలు నగరంలో కూడా బహుళ అంతస్తుల షాపింగ్ మాల్స్, వస్త్రాలయాలు వెలుస్తున్నాయి. నిత్యం వినియోగదారులతో రద్దీగా ఉంటున్నాయి. అగ్ని ప్రమాదాలు జరిగితే ప్రాణ నష్టం నివారించే ఫైర్ సేఫ్టీ చర్యలు పలు షాపింగ్ మాల్స్ పాటించడం లేదు. అగ్నిమాపక శాఖల నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) తీసుకోవడం లేదు. నంద్యాల చెక్‌పోస్ట్ సమీపంలో అగ్నిమాపక శాఖ ఎన్‌వోసీ లేకుండానే బుధవారం ఎంతో ఆర్భాటంగా 'వస్త్రాలయం' ప్రారంభించారు. ప్రారంభ ఆఫర్ ఇవ్వడంతో వేలాది మంది ప్రజలు అక్కడకు తరలివెళ్లారు. ఆ సమయంలో అగ్ని ప్రమాదం జరిగితే బాధ్యులెవరు? అగ్నిమాపక శాఖ ఎన్‌వోసీ లేకుండా బహుళ అంతస్తుల భవనం నిర్మాణానికి కార్పొరేషన్, కుడా అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారో వారికే తెలియాలి. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించని ఆ వస్త్రాలయంపై జిల్లా ఫైర్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో మరి. ధన, రాజకీయ బలంతో నిబంధనలు బుగ్గిపాలు చేస్తున్న షాపింగ్ మాల్స్‌పై చర్యలు తీసుకోవడంలో కార్పొరేషన్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్పష్టం తెలుస్తోంది. ఇప్పటికైనా షాపింగ్ మాల్స్‌లో అధికారులు తనిఖీలు నిర్వహించి ఫైర్ సేఫ్టీ చర్యలు తీసుకోవాలని సర్వత్రా డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి.

కర్నూలు నగరం దినదినాభివృద్ధి జరుగుతుంది. అదే క్రమంలో ప్రజల అవసరాల కోసం వివిధ షాపింగ్ మాల్స్ కూడా వస్తున్నాయి. నగరాభివృద్ధిలో భాగంగా షాపింగ్ మాల్స్‌ను స్వాగతించాల్సిందే. అయితే ఆ మాల్స్‌లో వివిధ వస్తువులు, వస్త్రాలు కొనుగోలు కోసం వచ్చే ప్రజలు, వినియోగదారుల ప్రాణాలకు రక్షణ ప్రశ్నార్థకంగా మారుతోంది.



ఇందుకు ఫైర్ సేఫ్టీ చర్యలు పాటించకుండా, అగ్ని మాపక శాఖ నిరభ్యంతర పత్రాలు లేకుండానే బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టడం, షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేయడం పైనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. నగరంలో సీ క్యాంప్ - నంద్యాల చెక్ పోస్ట్ ప్రధాన రహదారి ఏరియా, గాంధీనగర్, పెద్దపార్క్ రోడ్, బస్టాండ్ రోడ్ తదితర ప్రాంతాల్లో మాల్స్ ఏర్పాటు అవుతున్నాయి. వ్యాపారం, ధనాపేక్షే తప్పా వినియోగదారుల ప్రాణాలకు రక్షణ కల్పించచడం లేదనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. మెజార్టీ షాపింగ్ మాల్స్‌కు అగ్నిమాపక శాఖ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్‌వోసీ) తీసుకోలేదని ఆ శాఖ అధికారుల ద్వారా తెలుస్తోంది. ఇటీవలే సీఎంఆర్ షాపింగ్ మాల్ యాజమాన్యం అగ్నిమాపక శాఖ ఎన్‌వోసీ కోసం దరఖాస్తు చేస్తే నిబంధనల ప్రకారం 25 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ లేదని దరఖాస్తును ఆశాఖ అధికారులు తిరస్కరించారు.

ఫైర్ సేఫ్టీ నిబంధనలు బుగ్గిపాలు

నంద్యాల చెక్‌పోస్ట్ ఏరియా సమీపంలో బహుళ అంతస్తుల భవనం (సెల్లార్‌తో పాటు జీ+4)లో బుధవారం వస్త్రాలయం షాపింగ్ మాల్ ప్రారంభించారు.

మిగతా 6వ పేజీలో

నిండుకుండలా జీడీపీ

- హంద్రీకి నీటి విడుదల నిలిపివేత

గోనెగండ్ల, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): గాజులదిన్నె ప్రాజెక్టు(జీడీపీ) నిండుకుండలా మారింది. ప్రాజెక్టు నుంచి హంద్రీనదికి నీటి విడుదలను ఇరిగేషన్ అధికారులు గురువారం ఉదయం నిలిపివేశారు. మూడు రోజులుగా వరద వచ్చి చేరడంతో నీటి విడుదల కొనసాగింది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుంచి 100క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుందని, ప్రస్తుతం జీడీపీలో నీటిమట్టం పూర్తిస్థాయిలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టులో నీరు సామర్థ్యానికి తగ్గట్టుగా పూర్తిగా ఉందని, ఇప్పటి నుంచి ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే నీటిని ఎప్పటికప్పుడు దిగువకు విడుదల చేస్తామన్నారు. రబీ సీజన్‌లో జీడీపీ ఆయకట్టు రైతులుకు నీటి ఇబ్బంది లేకుండా ఉంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.

నకిలీ విత్తనాలతో ముంచారు

- ఒక్కొక్క మొక్కకు ఐదు కంకులు
- రోడ్డెక్కిన మొక్కజొన్న రైతులు
- పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

5

ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు గల్లంతు

సబ్ రిజిస్ట్రార్ అవినీతి దందా..!

- సరైన స్టాంప్ డ్యూటీ విలువ తీసుకోకుండా రిజిస్ట్రేషన్
- ప్రభుత్వ ఖజానాకు రూ.20.26 లక్షలు గండి
- ఉప లోకాయక్త విచారణలో వెలుగులోకి
- సబ్ రిజిస్ట్రార్ రాజశేఖర్‌పై క్రమశిక్షణ చర్యలు

కర్నూలు, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి రాజ్యమేలుతోంది. డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ మొదలుకొని మార్కెట్ వాల్యువేషన్ సర్టిఫికెట్ జారీ వరకు ప్రతి పనికి ఓ రేటు చొప్పున అక్రమంగా వసులు చేస్తున్నారు. మరోవైపు స్టాంప్ డ్యూటీ విలువను భారీగా తగ్గించి డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేస్తూ ప్రభుత్వ ఖజానాకు రూ.లక్షలు గండి కొడుతున్నారు. ఆదోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఇందుకు వేదికగా మారింది. ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుపై లోకాయుక్త విచారణలో సబ్ రిజిస్ట్రార్ ఆర్.రాజశేఖర్ అవినీతి భాగోతం వెలుగు చూసింది. స్టాంప్ డ్యూటీ రూపంలో ఖజానాకు గండికొట్టిన రూ.20.26లక్షలు రాబట్టడమే కాకుండా ఆయనపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. ఆదోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గతంలో కూడా ఇలాంటి సంఘటనలు వెలుగు చూశాయి. సబ్ రిజిస్ట్రార్ సస్పెన్షన్ వేటుకు గురయ్యారు.



ఆదోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

ఆదోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో రోజుకు 40-50 వివిధ రకాలు డాక్యుమెంట్లు రిజస్ట్రేషన్ జరుగుతున్నాయి. 2023లో పని చేసిన సబ్ రిజిస్ట్రారు ఆర్.రాజశేఖర్ డాక్యుమెంట్ నంబరు.5352/2023 కింద స్థిరాస్తి రిజిస్ట్రేషన్ చేశారు. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ నిబంధనల మేరకు సరైన స్టాంప్ డ్యూటీ విలువ తీసుకోకుండా తక్కువ స్టాంపు డ్యూటీకే రిజిస్ట్రేషన్ చేశారని, తద్వారా ప్రభుత్వం రూ.లక్షలు ఆదాయం కోల్పోవాల్సి వచ్చిందని, దీనిపై విచారణ చేయించాలని కోరుతూ ఆదోనికి చెందిన వై.రామకృష్ణ అనే వ్యక్తి కర్నూలు నగరం సంతోష్‌నగర్‌లోని ఏపీ ఉప లోకాయుక్తలో 2024లో ఫిర్యాదు చేశారు. సబ్ రిజిస్ట్రార్ ఆర్.రాజశేఖర్ అవినీతికి పాల్పడి, స్టాంప్ డ్యూటీ విలువ తక్కువ స్వీకరించడం ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.20,26,200 ఆర్థికంగా నష్టం వాటిల్లిందని ఫిర్యాదుదారుడి ప్రధాన ఆరోపణ. ఫిర్యాదు నంబరు 246/2024/బీ1 కింద కేసు నమోదు చేసిన ఉప లోకాయుక్త పి.రజని విచారణ చేపట్టారు. సమగ్ర విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ ఇన్స్‌పెక్టర్ జనరల్ (ఐజీ)కి నోటీస్ జారీ చేశారు. విచారణ చేపట్టిన ఐజీ ఆదోని సబ్‌రిజిస్ట్రార్ రాజశేఖర్ దస్తావేజు నం.5352/2023కు సరైన స్టాంపు డ్యూటీ లేకుండానే రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆధారాలతో నిరూపించారు. దీంతో ఆ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తి నుంచి రూ.20.26 లక్షలు రికవరీ చేశారు. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా 1991 ఆంధ్రప్రదేశ్ సర్వీసెస్ సీసీఏ నియమాల ప్రకారం సబ్ రిజిస్ట్రార్ రాజశేఖర్‌కు మూడేళ్ల ఇంక్రిమెంట్లు ఆపేస్తూ ఉప లోకాయుక్త పి.రజని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఒక్క డాక్యుమెంట్ రిజిస్ట్రేషలో ఒక్కటే స్టాంప్ డ్యూటీ తక్కువ తీసుకున్నారా? ఇతర డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్‌లో కూడా స్టాంప్ డ్యూటీ రూపంలో ప్రభుత్వ ఖజానాకు గండికొట్టారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ మరెన్నో అక్రమాలు వెలుగు చూసే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

ఎంపీపీపై అవిశ్వాసానికి నోటీసు

- సబ్ కలెక్టర్‌కు అందజేసిన వైసీపీ ఎంపీటీసీలు

ఆదోని, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆదోని ఎంపీపీ బడాయి దానమ్మపై అవిశ్వాస తీర్మానం తీసుకురావాలని వైసీపీ ఎంపీటీసీలు నిర్ణయించారు. గురువారం వారు సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్‌కు అధికారిక నోటీసు సమర్పించారు. సబ్‌కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న ఎంపీటీసీలు ఆధార్, ఐడీ కార్డులు, సంతకాలతో కూడిన నోటీసును ఇచ్చారు. సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ నోటీసును స్వీకరించి కలెక్టర్‌కు పంపిస్తామని, తదుపరి ప్రక్రియను త్వరలోనే తెలియజేస్తామని చెప్పారు. ఈసందర్భంగా వైసీపీ నాయకులు చంద్రకాంత్‌రెడ్డి, గురునాథరెడ్డి, ఎంపీ టీసీ శివకుమార్ మాట్లాడారు. కపటి ఎంపీటీసీగా గెలిచిన దానమ్మను వైసీపీ తరఫున ఎంపీపీగా ఎన్నుకున్నామని గుర్తుచేశారు. దానమ్మ బీజేపీలో చేరగా, రెండు సీట్లు టీడీపీ వద్ద ఉండగా, మిగతా 20మంది వైసీపీ ఎంపీటీసీలు ఒకే తాటిపై ఉన్నారని స్పష్టంచేశారు. సబ్‌కలెక్టర్ వివరాలు సేకరించగా, త్వరలోనే అవిశ్వాస ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఎంపీటీసీలు శివకుమార్, నరేందర్‌రెడ్డి, ఈరన్న పాల్గొన్నారు.

సీపీఐ జాతీయ కార్యదర్శిగా రామకృష్ణ



ఆలూరు, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సీపీఐ జాతీయ కార్యదర్శిగా కర్నూలు జిల్లా ఆలూరు మండలం మొలగవల్లి గ్రామ వాసి కె.రామకృష్ణ నియమితులయ్యారు. ఛత్తీస్‌ఘడ్‌లో జరిగిన 25వ సీపీఐ జాతీయ సభల్లో ఆయనను నియమించారు. మండలంలోని మొలగవల్లి గ్రామానికి చెందిన రామకృష్ణ విద్యార్థి దశ నుంచే ఏఐఎస్ఎఫ్ నాయకుడిగా, సీపీఐలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశారు. అనంతపురం జిల్లాలో సీపీఐ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి జాతీయస్థాయిలో గుర్తింపు ఇచ్చారు. జాతీయ కార్యదర్శిగా నియామకమైన రామకృష్ణ 'ఆంధ్రజ్యోతి'తో ఫోన్‌లో మాట్లాడారు. జాతీయ స్థాయిలో గుర్తింపు ఇచ్చి కార్యదర్శిగా నియమించడం ఆనందంగా ఉందన్నారు. సీపీఐ జాతీయ కార్యదర్శిగా రామకృష్ణ నియామకంపై ఆయన స్వగ్రామమైన మొలగవల్లిలో బంధువులు, మిత్రులు, సీపీఐ, తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్, ఆలూరు సీపీఐ మండల కార్యదర్శి రామాంజనేయులు, ఆలూరు తాలూకా ఏఐటీయూసీ అధ్యక్షుడు రంగన్న రామకృష్ణకు అభినందనలు తెలిపారు.

యువకుడిపై దాడి

- ఆరుగురిపై కేసు నమోదు

ఆదోని, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఓ యువకుడిపై దాడి నేపథ్యంలో ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు త్రీటౌన్ సీఐ రామలింగమయ్య తెలిపారు. గురువారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణానికి చెందిన ఓ యువకుడు సీఎం యోగి ఆదిత్యనాథ్ ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన ఫొటోను వరాహం ఆకారంలో మార్ఫింగ్ చేశాడు. ఆ యువకుడిని ఓ ఆలయానికి తీసుకెళ్లి క్షమాపణలు చెప్పించడమేగాకుండా పూజ చేయించి ఆ వ్యక్తిపై ఆరుగురు యువకులు దాడి చేశారు. బాధిత యువకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఎవరూ కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకుని రెచ్చగొట్టే విధంగా వ్యవహరించొద్దని ఆయన సూచించారు.

బేడ, బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చాలి

- అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే కోట్ల



డోన్ టౌన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): బేడ బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి గురువారం అసెంబ్లీలో ప్రస్తావించారు. బేడ బుడగ జంగాల కమిటీ 1976 నుంచి ఏపీలో షెడ్యూల్ కులంగా గుర్తింపు పొందిందన్నారు. 2022లో జరిగిన సవరణ వల్ల వారి ఎస్సీ జాబితా హోదా కేవలం తెలంగాణకే పరిమితమైందని పేర్కొన్నారు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత ఏపీలో ఉన్న బేడగ బుడగ జంగాల కమిటీని ఎస్సీ జాబితా నుంచి తప్పించారన్నారు. ఈ కమిటీకి విద్య, ఉపాధి సంక్షేమ పథకాలు వంటి బేడ బుడగ జంగాలు అనేక రకాల ప్రయోజనాలకు దూరమయ్యారని ప్రస్తావించారు. తిరిగి ఎస్సీ జాబితాలో చేర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని అసెంబ్లీలో కోరారు.

బీజేపీని బలోపేతం చేద్దాం

- జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు



ర్యాలీగా వెళ్తున్న బీజేపీ నాయకులు

డోన్ టౌన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు వివరించి బీజేపీని మరింత బలోపేతం చేద్దామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు పక్షోత్సవాల్లో భాగంగా డోన్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు, జిల్లా ఉపాధ్యక్షుడు సందు వెంకటరమణ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జనసంఘ్ వ్యవస్థాపకుడు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం కొందరు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో కిరణ్, సుధాకర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, ప్రసాద్‌గౌడు, గీతామాధురి, తదితరులు పాల్గొన్నారు.

- పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని బీజేపీ కార్యాలయంయలో బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హేమసుందర్ రెడ్డి, రామయ్య, వెంకటేశ్వర్లు, చలపతిరావు పూలమాల వేసి నివాళి అర్పించారు. నాగార్జున, హెచ్‌కే హరినాయుడు, హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలతో ముంచారు

- ఒక్కొక్క మొక్కకు ఐదు కంకులు
- రోడ్డెక్కిన మొక్కజొన్న రైతులు
- పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

మొక్కజొన్న సాగు కోసం లక్షలకు లక్షలు పెట్టుబడులు పెట్టారు. ఎంతో విశ్వాసంతో విత్తనాలు కొనుగోలు చేశారు. ధనార్జనే ధ్యేయంగా కొన్ని దుకాణాలు రైతులను నిలువునా ముంచాయి. నకిలీ విత్తనాలతో రైతులు నట్టేట మునిగిపోతున్నారు. నిత్యం పత్తి, మిరప రైతులు నకిలీ విత్తనాలతో మోసపోయేవారు. ఇప్పుడు మొక్కజొన్న రైతు కూడా వారి సరసన చేరారు. నకిలీ విత్తనాలు ఇచ్చి తమను మోసం చేశారంటూ నందికొట్కూరు రైతులు రోడ్డెక్కారు. ఆయా కంపెనీలు, దుకాణాలపై స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



రోడ్డుపై బైఠాయించిన రైతులు

నందికొట్కూరు, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఎంతో నమ్మకంతో మొక్కజొన్న విత్తనాలను కొనుగోలుచేసిన రైతులను కొన్ని దుకాణాలు నకిలీలతో నిలువునా ముంచాయి. గురువారం నందికొట్కూరు రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు పట్టణంలోని ర్యాలీ నిర్వహించి, పటేల్ సెంటర్‌లో బైఠాయించి రాస్తారోకో చేశారు. రైతులు చేపట్టిన ఆందోళనకి వామపక్ష పార్టీల నాయకులు నరసింహులు, రఘురాంమూర్తి, నాగేశ్వర రావు, పక్కీర్‌సాహెబ్, వెంకటేశ్వర్లు మద్దతు తెలిపారు. రైతుసంఘం నాయకుడు రవి శెట్టి మాట్లాడుతూ జూన్, జూలై నెలల్లో శ్రీపల్లవి హైబ్రిడ్ సీడ్స్, శ్రీవెంకటేశ్వర విత్తనాల దుకాణంలో జిల్135, మరికొన్ని దుకాణాల్లో కార్గిల్ 9133 రకం విత్తనాలను రైతులు కొనుగోలు చేశారన్నారు. ఈ విత్తనాలతో ఒక్క నందికొట్కూరులోనే 500 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేసినట్లు తెలిపారు. ఖరీఫ్ ప్రారంభంలోనే విత్తనా లను నాటామని సరైన వర్షాలు కురవడంతో దిగుబడుగులు ఆశాజనకంగా ఉంటా యనుకుంటే ఒక్కొక్క మొక్కకు ఐదు కంకులొచ్చాయని, అందులో ఏఒక్క కంకికి కూడా విత్తనాలు లేవని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. నకిలీ విత్తనాలు అందజేసిన దుకాణం, కంపెనీలపై చర్యలు తీసుకోవాలని పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ చంద్రశేఖర్ ఏవో షేక్షావలిని పిలిపించి పొలాలను పరిశీలించారు.



పొలం పరిశీలన

పదేపదే మోసం చేస్తున్నా..

శ్రీపల్లవి హైబ్రిడ్ దుకాణం నకిలీ విత్తనాలను అందజేస్తూ తమను పదేపదే మోసం చేస్తోందని రైతులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా వరి, మినుములు, మిరప, మొక్కజొన్న నకిలీ విత్తనాలను కొనుగోలుచేసి మోసపోయామని రైతులు పలుమార్లు ఫిర్యాదులు చేసిన దాఖలాలున్నాయి. జిల్ 135 కంపెనీ డీలర్‌షిప్ ఉన్నది వెంకటేశ్వర విత్తనాల దుకాణానికి ఉండగా శ్రీపల్లవి హైబ్రిడ్ దుఖాణంలో కూడా ఇదే కంపెనీ విత్తనాలను రైతులకు అమ్మడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ షాపుపై వ్యవసాయాధికారులు చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యమేమిటో తెలియడం లేదు.



4 లక్షలు పెట్టుబడి పెట్టా

పది ఎకరాల పొలం కౌలుకు తీసుకున్నా. జిల్ 135రకం మొక్కజొన్న విత్తనాలు నాటా. మొత్తం 10ఎకరాలకు రూ.4లక్షలు ఖర్చు చేశా. ఒక్కొక్క చెట్టుకు నాలుగు, ఐదు కంకులు వచ్చాయి. ఈ విత్తనంతో పూర్తిగా నష్టపోయా.

- ఉశేనమ్మ, రైతు, నందికొట్కూరు

70 ఎకరాల్లో మొక్కజొన్న సాగు



70 ఎకరాలను కౌలుకు తీసుకొని కార్గిల్ 9133, జిల్ 135 రకం మొక్కజొన్న విత్తనాలను సాగుచేశా. కౌలు ఎకరాకు 18 వేలు. రూ.25లక్షలకు పైగా పెట్టుబడులు పెట్టాను. కంకులకు విత్తనాలు లేవు. అప్పుల ఊబిలో కూరుకుపోయా. ప్రభుత్వం న్యాయం చేయాలి.

- మౌలాలి, నందికొట్కూరు

రైతులకు న్యాయం జరిగేలా చూస్తా

రైతుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా. విత్తనాల దుకాణాల యజమానుల ద్వారా కంపెనీలను ఇక్కడికి పిలిపిస్తాం. రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం.

- షేక్షావలి, ఏవో, నందికొట్కూరు

టెక్నాలజీని వినియోగించుకోండి

- ఎస్పీ విక్రాంత్ పాటిల్
- ప్రతిభ కనబర్చినవారికి ప్రశంసాపత్రాలు



హొళగుంద ఎస్ఐ దిలీప్‌కుమార్‌కు ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎస్పీ

కర్నూలు క్రైం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కేసుల ఛేదనకు టెక్నాలజీని వినియోగించుకోవాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ పేర్కొన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలతో నేర సమీక్ష సమావేశం నిర్వహించి పోలీసు అధికారులతో మాట్లాడారు. ప్రతి సబ్ డివి జన్‌కు ఒక డాగ్ స్క్వాడ్, క్యూజ్ టీమ్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి కేసు వివరాలు ఎప్పటికప్పుడూ సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేయాలన్నారు. ఈ నెల 29 నుంచి అక్టోబరు 26 వరకు నాలుగు వారాల పాటు రోడ్డు భద్రతపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గత నెలలో వివిధ కేసుల్లో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. సమావేశంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జునరావు, డీఎస్పీలు బాబు ప్రసాద్, వెంకట్రామయ్య, భార్గవి, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు
- ఓజీ సినిమాకు వెళ్తుండగా ప్రమాదం



బోయ మోహన్(ఫైల్)

గోనెగండ్ల, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని లింగందిన్నె క్రాస్ రోడ్డు దగ్గర గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మాచాపురం గ్రామానికి చెందిన బోయ మోహన్(33) అనే యువకుడు మృతి చెందాడు. అలాగే చాకలి శ్రీరాములు అనే వ్యక్తి కి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలివీ.. దేవనకొండ మండలం మాచాపురం గ్రామానికి చెందిన బోయ మోహన్, చాకలి శ్రీరాములు స్నేహితులు. అయితే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నటించిన ఓజీ సినిమా బెనిఫిట్ షోను చూసేందుకు ద్విచక్రవాహనంపై బుధవారం రాత్రి ఇద్దరు కలిసి కోడుమూరుకు వెళ్లారు. రాత్రి సినిమాను చూసి మాచాపురం గ్రామానికి వెళ్లారు. అయితే గురువారం తెల్లవారుజామున మరో సారి ఓజీ సినిమాను చేసేందుకు మోహన్, శ్రీరాములు కోడుమూరుకు దిచక్రవాహనంపై వెళ్తుండగా లింగందిన్నె క్రాస్ రోడ్డు దగ్గర గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో బోయ మోహన్ అక్కడిక్కడే మృతి చెందగా శ్రీరాములుకు తీవ్రగాయాలయ్యాయి. శ్రీరాములుని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మోహన్ భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

బకాయిల భారం మోయలేం

- కలెక్టర్‌కు డిగ్రీ కళాశాల యాజమాన్యాల వినతి



కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు

కర్నూలు అర్బన్, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): డిగ్రీ కళాశాలలకు చెల్లించాల్సిన రీయింబర్స్‌మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీజులు(ఆర్టీఎఫ్)పెద్ద మొత్తంలో పెండింగ్‌లో పడ్డాయి. ఈబకాయిల భారం ఇక మోయలేమని కళాశాలల యాజమాన్యాలు వాపోతున్నాయి. జిల్లాలో డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసి కళాశాలలు విద్యార్థులను ముప్పుతిప్పలు పెడుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం నుంచి ఫీజు బకాయిలు కోట్లలో ఉండటంతో కళాశాలల నిర్వహణతో పాటు ఉపాధ్యాయుల జీతాలు, ఇతర ఖర్చులు భరించలేకపోతున్నామని యాజమాన్యాలు ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్లాయి. ప్రభుత్వ విభాగాలు సేవా చార్జీలు, పన్నులు నిరంతరంగా వసూలు చేయడంతో కళాశాలలపై భరించలేని భారం పడుతోందని ఆందోళన చెందుతున్నాయి. గురువారం కర్నూలు కలెక్టర్ సిరిని ఆమె చాంబర్‌లో ఉమ్మడి జిల్లా ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు కలిశాయి. పెండింగ్ బకాయిలు వెంటనే కళాశాలలకు అందేలా చూడాలని కోరారు. ఏపీపీడీసీఎం అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటర్ రమేష్, ఈసీ మెంబర్ వంశీ రఘుకుమార్, మనోజ్ కు మార్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దసరా సెలవుల తర్వాత సమ్మెకు వెళ్లాలనే ఆలోచనలో ఉన్నట్లు కలెక్టర్‌కు వివరించారు. ప్రభుత్వానికి జిల్లాలోని పరిస్థితిని వివరించాలని వారు కలెక్టర్‌ను కోరారు.

ఈతకు వెళ్లి విద్యార్థుల గల్లంతు

- కేసీ కెనాల్‌లో ఇద్దరు, నూతనపల్లెలో మరొకరు



అశోక్



ప్రశాంత్

కర్నూలు క్రైం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నగరంలోని త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసీ కెనాల్‌లో ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు గల్లంతయ్యారు. వివరాల మేరకు.. వాసవి నగర్ ఎస్ఏపీ క్యాంప్‌కు చెందిన వడ్డె అశోక్ (13), సీతారామనగర్‌కు చెందిన కొమ్ము ప్రశాంత్ (12) వినాయక ఘాట్ సమీపంలోని కేసీ కెనాల్‌కు వచ్చారు. స్నేహితులతో కలసి సాయంత్రం ఈత కోసం కేసీలో దిగారు. అయితే ఈత రాక నీటిలో మునిగి కొట్టుకుపోయారు. స్థానికులు కాపాడే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. విద్యార్థుల బంధువులు, తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు, తల్లిదండ్రులు కేసీ కెనాల్‌లో గురువారం రాత్రి వరకు గాలించినా ప్రయోజనం లేదు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శేషయ్య తెలిపారు. అశోక్ 9వ తరగతి, ప్రశాంత్ 7వ తరగతి ఎస్ఏపీ క్యాంప్ పాఠశాలలో చదువుతున్నారు.

- మరో ప్రమాదంలో తాలుకా పోలీస్ స్టేషన్ పరిధిలో నూతనపల్లె గ్రామంలో శ్రీనివాసులు (16) అనే విద్యార్థి బావిలో పడి మృతి చెందాడు. శ్రీనివాసులు తల్లిదండ్రులు పనికి వెళ్లారు. శ్రీనివాసులు అవ్వ వద్దనే ఉంటూ ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. స్నేహితులతో కలిసి బావిలో ఈతకు వెళ్లాడు. ఈత రాక మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీధర్ తెలిపారు.

కేసీ కెనాల్‌లో మృతదేహం లభ్యం

పాములపాడు, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బనకచెర్ల హెడ్‌రెగ్యులేటర్ సమీపంలోని పవర్‌హౌస్ వద్ద కేసీ కెనాల్‌లో అజూరు హుస్సేన్ (25) అనే వ్యక్తి మృతదేహం లభ్యమైంది. గురువారం పాములపాడు పోలీసులు తెలిపిన వివరాల మేరకు... కర్నూలులోని చిత్తారివీధికి చెందిన అజూర్ హుస్సేన్ కనబడటం లేదని కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 18న ఆయన తండ్రి షేక్షావలి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నారు.

చాపిరేవులలో బంగారం చోరీ

నంద్యాల టౌన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలోని ఓ ఇంట్లో చోరీ జరిగినట్లు తాలుకా పోలీసులు గురువారం తెలిపారు. తాలుకా పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చాపిరేవుల్లోని దూదేకుల బాలుడు ఉదయం కూలి పనులకు వెళ్లాడు. ఈ విషయం గమనించిన దుండగులు ఇంట్లోకి వెళ్లి ఆరు తులాల బంగారు అభరణాలను అపహరించినట్లు పోలీసులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.



కె.నాగలాపురంలో కాత్యాయని అలంకరణలో సుంకులాపరమేశ్వరీ అమ్మవారు



కూష్మాండ మాత అలంకారంలో నందవరం చౌడేశ్వరీమాత



చాగలమర్రిలో గాయత్రీదేవి అలంకారంలో అమ్మవారు



గీతామందిరంలో మూల చండిక దేవిగా అమ్మవారు

వివిధ రూపాల్లో అమ్మవారు

కర్నూలు కల్చరల్/ మహానంది/ బనగానపల్లె/ మంత్రాలయం/ గూడూరు/ బేతంచెర్ల/ చాగలమర్రి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో నాలుగో రోజు గురువారం దేవీ శరన్నవరాత్రుల శోభ సంతరించుకుంది. మించిన్ బజార్‌లోని పెద్ద అమ్మవారిశాలలో అమ్మవారు వారాహి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పూలబజార్‌లోని చిన్న అమ్మవారిశాలలో అమ్మవారు బాలత్రిపుర సుందరీదేవిగా దర్శనమిచ్చారు. వన్‌టౌన్‌లోని కాళికాంబ మాత కాత్యాయని దేవిగా, పాతనగరంలోని గీతామందిరంలోని అమ్మవారు మూల చండిక దేవిగా, కల్లూరులోని వాసవీ కన్యకా పరమేశ్వరిదేవి రాజ రాజేశ్వరి దేవిగా దర్శనమిచ్చారు. చిత్తారివీధిలోని నిమిషాంబ ఆలయంలో అమ్మవారికి మహాలక్ష్మీదేవి అలంకరణ చేశారు.

మహానంది క్షేత్రంలో సాయంత్రం అమ్మవారు కూష్మాండ దుర్గ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం సింహ వాహనంపై క్షేత్రవీధుల్లో విహరించారు. బనగానపల్లె మండలం నందవరంలో చౌడేశ్వరీ అమ్మవారు కూష్మాండమాత అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గూడూరు మండలం కె.నాగలాపురంలో సుంకులాపరమేశ్వరి అమ్మవారు గురువారం కాత్యాయణి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠంలో వెలసిన గ్రామదేవత మంచాలమ్మ శాకాంబరిదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురంలో వెలసిన మద్దిలేటి స్వామి, మహాలక్ష్మి అమ్మవార్ల క్షేత్రంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారు గాయత్రీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. చాగలమర్రి మండలంలో అమ్మవారు గాయత్రీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.



మహానందిలో సింహ వాహనంపై గ్రామోత్సవం

గుంత



మండలంలోని పెంచికలపాడు నుంచి గూడూరుకు వెళ్లేదారి గుంతలమయంగా మారింది. దాదాపు 12 కి.మీ.ల దారిలో పలుచోట్ల గంతలు పడ్డాయి. గుంతలను పూడ్చి సమస్యను పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు. **- గూడూరు**

చెత్త



నగరంలోని 50వ వార్డు కొత్తపేటలోని రహదారి పక్కన చెత్త పేరుకుపోయింది. బీరువాల తయారీ కేంద్రం నుంచి తుంగభద్ర నదికి వెళ్లే రహదారిలో ముక్కుమూసుకోవలసి వస్తోందని అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. **- కర్నూలు న్యూసిటీ**

చింత



అమడగుంట్ల ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరడంతో నూతన భవనంలో తరగతులు నిర్వహిస్తున్నారు. గోడపక్క నుంచి విద్యార్థులు వెళుతుంటారని ప్రమాదం చోటుచేసుకోక ముందే భవనాన్ని కూల్చాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. **- కోడుమూరు రూరల్**

పొలం రస్తా సమస్య పరిష్కారం

సి. బెళగల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొల్లలదొడ్డి గ్రామంలో 20 సంవత్సరాల నుంచి వేధిస్తున్న పొలం రస్తా సమస్య గురువారం పరిష్కారమైంది. గ్రామానికి చెందిన రైతులు రాఘవేంద్ర, రాములమ్మ, కేశమ్మ, పక్కీరన్న, లోకేష్ తరుచూ గొడవలు పడే వారు. దీతో లోకేష్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాశ్‌రెడ్డికి సమస్యను వివరించారు. ఆయన గ్రామానికి చేరుకుని ఇరువర్గాలకు నచ్చజెప్పి పరిష్కరించారు. ఎంపీపీ బొంతల మునెప్ప, సర్పంచ్ రామాజినమ్మ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, ప్రకాశ్‌ఆచారి, లక్ష్మన్న, అకులబసయ్య, వెంకటేశ్వర్లు, రమేష్‌ఆచారి ఉన్నారు.



వివరాలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాశ్‌రెడ్డి

ప్రభుత్వ ఉద్యోగుల సేవలు కీలకం



కలెక్టర్‌ను కలిసిన ఎన్జీవోస్ అసోసియేషన్ నాయకులు

కర్నూలు కలెక్టరేట్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ శాఖలో ఉద్యోగుల సేవలు కీలకమని కలెక్టర్ డా.ఏ.సిరి అన్నారు. ఏపీ ఎన్జీవోస్ జిల్లా పూర్వ అధ్యక్షుడు వీసీహెచ్ వెంగల్‌రెడ్డి, నగర అధ్యక్షుడు ఎంసీ కాశన్న ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిశారు. కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, కేసీహెచ్ కృష్ణుడు, శ్రీనివాస యాదవ్, రామకృష్ణ, ఉషారాణి, బజారి, షమీఉల్లా సత్యనారాయణ పాల్గొన్నారు.

చిరు వ్యాపారులపై వేధింపులు ఆపాలి

కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): రోడ్డు పక్కన వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారులపై నగర పాలక అధికారుల వేధింపులు ఆపాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు పి.నిర్మల డిమాండ్ చేశారు. గురువారం ఉన్నతాదికారుల విధానాలను వ్యతిరేకిస్తూ జడ్పీ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఇక్బాల్, శివప్రసాద్ పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న వ్యాపారులు

ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఎన్నిక

కర్నూలు ఎడ్యుకేషన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని ప్రెసిడెంట్ పీవీ రమణారావు, రాష్ట్ర అధ్యక్షుడు డి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా శివరాముడు, అధ్యక్షుడిగా కే.రాధాకృష్ణ, ఉపాధ్యక్షులుగా ప్రవీణ్ కుమార్, చిట్టెమ్మ, ప్రధాన కార్యదర్శిగా కోటయ్య ఎన్నికయ్యారు.



డీబీసీడబ్ల్యూవో ప్రసూనతో ఉద్యోగులు

క్రీడాకారులను ప్రోత్సహించాలి

కర్నూలు స్పోర్ట్స్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు క్రీడాకారులను ప్రోత్సహించాలని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ అన్నారు. నగర శివారులోని ఆదర్శ విద్యామందిర్ క్రీడా మైదానంలో గురువారం రాష్ట్రస్థాయి జూనియర్ బాలబాలికల షూటింగ్ బాల్ చాంపియన్‌షిప్ పోటీను టీజీ ప్రారంభించారు. విద్యార్థులు తమకు ఇష్టమైన క్రీడలను ఎంచుకుని రాణించాలన్నారు. కేవీ సుబ్బారెడ్డి, ఆదర్శ విద్యాసంస్థల డైరెక్టర్ బి.హరికిషన్, బనగానపల్లె నెహ్రూ స్కూల్ డైరెక్టర్ రవితేజ, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు, రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేసన్ ప్రధాన కార్యదర్శి పరుశురాముడు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.



క్రీడాకారులతో మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్

బాల్య వివాహాలను అరికట్టాలి

కర్నూలు లీగల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలను అరికట్టాలని, ఈ సాంఘిక దురాచారానికి అందరూ స్వస్తి పలకాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి కోరారు. న్యాయ సేవాసదన్ భవన్‌లో గురువారం సమావేశం నిర్వహించారు. పురోహితులు, పాస్టర్లు, ఖాజీలు, ఆలయాల ఈవోలకు అవగాహన ఉండాలని, బాల్య వివాహాల కోసం వస్తే టోల్‌ఫ్రీ.నెం.15100కు ఫోన్ చేయాలన్నారు. ఐసీడీఎస్ అధికారి శారద మాట్లాడుతూ కొత్త చట్టాల ప్రకారం బాల్య వివాహాలు చేసిన వారికి రెండు సంవత్సరాల కఠిన కారాగారశిక్షపడుతుందన్నారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం, నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సండే చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్, ఖాజీలు, పాస్టర్లు, బచ్‌పన్ బచావో ఎన్జీవో మౌనిక తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లీలా వెంకట శేషాద్రి

'వాహన మిత్ర' గడువు పెంచాలి

కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేయనున్న వాహనమిత్ర గడువును పెంచాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప డిమాండ్ చేశారు. గురువారం ఆటో డ్రైవర్స్ యూనియన్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. దరఖాస్తు చేసినవారందరికీ ఇస్తామని, సచివాలయంలో సర్వర్లు పనిచేయడం లేదంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

నేడు కోడుమూరుకు శ్రీమఠం పీఠాధిపతి

కోడుమూరు, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్ర స్వామి పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు శుక్రవారం కోడుమూరుకు రానున్నారు. సాయంత్రం 4గంటలకు కొత్త, పాత బస్టాండ్ మీదుగా ధర్మపురి ధర్మశాస్త అయ్యప్పస్వామి ఆలయం ఊరేగింపు ఉంటుందని కమిటీ సభ్యుడు రాఘవేంద్ర తెలిపారు.

ప్రశంసలు అందుకున్న 'సామా' నాటకం

కర్నూలు కల్చరల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): టీజీవీ కళాక్షేత్రం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం, వరంగల్‌లోని కాళోజీ నారాయణరావు ఆడిటోరియంలో ప్రదర్శించిన 'జగదేక సుందరి సామా' నాటకం ప్రశంసలు అందుకుంది. అక్కడి ప్రేక్షకులు హర్షం వ్యక్తంచేశారని నాటక దర్శకుడు కళారత్న పత్తి ఓబులయ్య తెలిపారు.

విద్యుత్ కన్‌స్ట్రక్షన్ ఈఈగా భాస్కర్‌రావు

కల్లూరు, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కర్నూలు విద్యుత్ శాఖ కన్‌స్ట్రక్షన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఎం.భాస్కర్‌రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. అన్నమయ్య జిల్లా కోడూరు ఏడీఈగా పనిచేస్తున్న ఆయనకు పదోన్నత కల్పిస్తూ సీఎండీ కే.సంతోషరావు ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే కర్నూలు సర్కిల్ టెక్నికల్ ఈఈగా మహేశ్వరరెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

జీజీహెచ్‌లో పార్కింగ్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

కర్నూలు హాస్పిటల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పార్కింగ్ అస్తవ్యస్తంగా తయారైందని హెచ్‌డీఎస్ సాయిప్రదీప్ అన్నారు. గురువారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఆసుపత్రికి రోజూ3 వేల మంది రోగులు వస్తుంటారని, ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపడతో వారు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏప్రిల్‌లో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో స్థలం కేటాయిస్తామని, ఇంతవరకు కేటాయించలేదన్నారు. స్పందించిన కలెక్టర్ తనిఖీ చేసి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.

పటిష్ట నిఘా ఉండాలి

- ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్ సిరి



ఈవీఎం గోదాంను తనిఖీ చేస్తున్న కలెక్టర్

కర్నూలు కలెక్టరేట్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఈవీఎంల గోదాం వద్ద పటిష్టమైన నిఘా ఉంచాలని కలెక్టర్ డా.ఏ.సిరి ఆదేశించారు. ఈసీ మార్గదర్శకాల మేరకు త్రైమాసిక తనిఖీలో భాగంగా కలెక్టరేట్‌లోపి ఈవీఎం గోడౌన్‌ను గురువారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. ఎన్నికల సూపరింటెండెంట్ మురళి, టీడీపీ జనరల్ సెక్రటరీ ఎల్వీ ప్రసాద్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, బీజేపీ నాయకులు సాయిప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు న్యూసిటీ: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉండగలమని, జిల్లాను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ డా.ఏ.సిరి సూచించారు. గురువారం తుంగభద్ర నది సంకల్‌భాగ్ వద్ద పారిశుధ్య కార్మికులతో పరిసరాలను శుభ్రం చేశారు. కమిషనర్ పి.విశ్వనాథ్, ఇన్‌చార్జి ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్‌రెడ్డి, ప్రజారోగ్య అధికారి డా.కే.విశ్వేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ నిజాయితీ.. ఐఫోన్ అప్పగింత



ఆటో డ్రైవర్‌ను అభినందిస్తున్న సీఐ, ప్రయాణికుడు

కర్నూలు క్రైం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నగరానికి చెందిన ఆటోడ్రైవర్ రవికుమార్ నిజాయతీ చాటుకుని ప్రయాణికుడు మరచిపోయిన ఐఫోన్‌ను తిరిగి అప్పజెప్పాడు. వివరాల మేరకు.. అభిరాం అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి మౌర్యఇన్ జంక్షన్‌లో ఆటో ఎక్కి బాబా బృందావన్ నగర్‌లో దిగాడు. ఆటోలో తన ఐఫోన్‌ను మరిచిపోయాడు. అనంతరం ఆటో డ్రైవర్ వెంకటరమణ కాలనీకి వెళ్లి పెట్రోల్ పోయించే సమయంలో సీటుపై ఉన్న ఐఫోన్‌ను గమనించి, తాను దింపిన ప్రయాణికుడి ఇంటికి వెళ్లి ఫోన్‌ను అప్పగించాడు. ప్రయాణికుడు అభిరాం విషయాన్ని పోలీసులకు తెలపడంతో నాలుగో పట్టణ సీఐ విక్రమసింహ ఆటో డ్రైవర్‌ను అభినందించాడు.

డ్రంకెన్ డ్రైవ్‌లో జరిమానా

తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 11 మందికి కోర్టు జరిమాన విధించింది. వివరాల మేరకు.. వారం రోజులుగా ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ ఆధ్వర్యంలో డ్రంకెన్ డ్రైవ్‌తనిఖీలు చేశారు. 11 మంది మద్యం తాగి పట్టుబడటంతో గురువారం నిందితు లను కోర్టులో హాజరు పరిచారు. న్యాయా ధికారి ఒక్కొక్కరికి రూ.10వేల జరిమానా విదించినట్లు ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ తెలిపారు.

చికిత్సలో ఫార్మసిస్టు కీలకం





కర్నూలు పెద్దాసుపత్రిలో ఫార్మసిస్టులు, మైపర్‌లో..

కర్నూలు హాస్పిటల్/ఎడ్యుకేషన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రోగులకు చికిత్స చేయడంలో ఫార్మసిస్టులది కీలక పాత్ర అని జీజీహెచ్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డా.డి.శ్రీరాములు అన్నారు. గురువారం పెద్దాసుపత్రిలో ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం నిర్వహించారు. సీఎస్ఆర్ఎంవో డా.టీసీహెచ్ వెంకటరమణ, అడ్మినిస్ట్రేషన్ విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కిరణ్ కుమార్, డ్రగ్స్ స్టోర్ మెడికల్ ఆఫీసర్ డా.శారద, ఫార్మిసిస్టులు సత్యప్రసాద్, సోమశేఖర్, వీరాంజనేయులు, రాజేష్ నాయక్, బీవీఆర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

- నగరంలోని మదర్ థెరిసా ఇన్‌స్టిట్యూట్‌లో రూరత్ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్.జయరాముడు మాట్లాడుతూ కరోనా సమయంలో ఫార్మాసిస్టుల కృషి ఉందన్నారు. అకడమిక్ డైరెక్టర్ డా.స్టెల్లా సతీష్ మాట్లాడుతూ ఫార్మాసిస్టులు తమ విధులను నిర్లక్ష్యం చేయరాదన్నారు. ప్రిన్సిపాల్ డా.రాజ్‌కుమార్ కోఆర్డినేటర్ భాస్కర్, ఫార్మసిస్టులు పాల్గొన్నారు.

నేడు ఓపెన్ ఫోరం

కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నగరలోని పౌరుల పట్టణ ప్రణాళిక సమస్యల తక్షణ పరిష్కారానికి శుక్రవారం 'ఓపెన్ ఫోరం' నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పి.విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఎస్బీఐ కాలనీలోని కౌన్సిల్ సమావేశం భవనంలో ఎల్ఆర్ఎస్, నిర్మాణ అనుమతులలో ఇబ్బందులపై పౌరులు తమ సమస్యలను నేరుగా తెలపవచ్చునని, ఫిర్యాదులను నమోదు చేసి, పరిష్కారానికి అధికారులను ఆదేశిస్తామన్నారు.

లోపాలను సరిచేయాలి

కర్నూలు రూరల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఓటరు జాబితాలో లోపాలను సరిచేయాలని కర్నూలు రూరల్ తహసీల్దార్ టి.వెంకటరమేష్‌బాబు ఆదేశించారు. గురువారం కార్యలయంలో బీఎల్‌వోలతో సమీక్ష నిర్వహించారు. జాబితాలో ఉన్న ఓటర్లు ఉన్నారా లేదో ఇంటింటికి వెళ్ళి విచారించాలన్నారు.

యోగా ఫెడరేషన్ డైరెక్టర్‌గా అవినాశ్ శెట్టి

కర్నూలు స్పోర్ట్స్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఇంటర్నేషనల్ యోగా ఫెడరేషన్ డైరెక్టర్‌గా జిల్లా యోగా సంఘం అధ్యక్షుడు అవినాశ్ శెట్టిని నియమించారు. ఈమేరకు యోగా ఫెడరేషన్ ఆఫ్ ఏషియా అధ్యక్షుడు డా.రాదాకృష్ణ, అంతర్జాతీయ యోగా స్పోర్ట్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు ధర్మాచారి మైత్రానంద గురువారం ఉత్తర్వులు జారీ చేశారు



సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం

- 'డయల్ యువర్ కమిషనర్'లో విశ్వనాథ్

కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): నగర ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికే ప్రాధాన్యమిస్తున్నామని నగర పాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. గురువారం కార్యాలయంలో 'డయల్ యువర్ కమిషనర్' నిర్వహంచారు. వివిధ ప్రాంతాల నుంచి 41 ఫిర్యాదులు అందాయి. రహదారులు, డ్రైనేజీ, మౌలిక వసతుల పనులు నిధుల లభ్యతను పట్టి పూర్తి చేస్తామన్నారు. ప్రత్యామ్నాయంగా డబ్ల్యూబీఎం రహదారుల నిర్మాణానికి కృషి చేస్తామని, అసంపూర్తిగా ఉన్న పనులను సైతం ప్రారంభిస్తున్నట్లు కమిషనర్ వెల్లడించారు. కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకుంటామని, సుప్రీం కోర్టు నుంచి త్వరలోనే శాశ్వత పరిష్కారానికి ఆదేశాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక నుంచి ప్రతి గురువారం డయల్ యువర్ కమిషనర్ నిర్వహిస్తామని అన్నారు. మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డా.కే.విశ్వేశ్వరరెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్, ఇన్‌చార్జి ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్‌రెడ్డి, ఆర్వో జునైద్ డీసీపీ వెంకటరమణపాల్గొన్నారు.

భూమి కోల్పోయేవారి వివరాలు ఇవ్వండి

నగర పరిధిలోని చెక్ పోస్టు నుంచి ఎస్ఎస్ గార్డెన్స్ వరకు ఎన్‌హెచ్-340 సి రహదారి విస్తరణకు భూములు కోల్పోయే వారి వివరాలు త్వరగా ఇవ్వాలని కమిషనర్ విశ్వనాథ్ ఆర్అండ్‌బీ అధికారులను కోరారు. గురువారం కార్యాలయంలో ఆర్అండ్‌బీ, పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో కలిసి చర్చించారు.

మాల్స్.. డేంజర్ బెల్స్..!

3వ పేజీ తరువాయి

ఆ భవనాన్ని పరిశీలిస్తే ఫైర్ సేఫ్టీ నిబంధనలు తొక్కేశారు. తమ శాఖ నుంచి ఎన్‌ఓసీ తీసుకోలేదని అగ్ని మాపక శాఖ అధికారులు తెలిపారు. ఫైర్ సేఫ్టీ నిబంధనల ప్రకారం ఫైర్ ఎగ్జిట్‌లు, హైడ్రెంట్‌లు, స్ప్రింక్లర్లు, పంప్ రూమ్‌లు ఏర్పాటు చేయాలి. మాల్‌లోకి వెళ్లేందుకు ప్రవేశ ద్వారం (ఎంట్రెన్స్ మెయిన్ డోర్), బయటకు వెళ్లేందుకు ఎగ్జిట్ డోర్, పై అంతస్తుల్లో ప్రవేశ (ఎంట్రీ), నిర్గమన (ఎగ్జిట్) కోసం వేరువేరు మార్గాలు, భద్రతపై సైనేజ్ బోర్డులు, స్మోక్ అలారం.. వంటివి ఏర్పాటు చేయాలి. అలాగే 500 స్క్వేర్ మీటర్లు దాటిన బహుళ అంతస్తుల భవనాలకు రెండు మీటర్లు వెడల్పుతో మెట్ల మార్గం ఉండాలని ఫైర్ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇందులో మెజార్టీ నిబంధనలు పాటించలేదని, ముఖ్యంగా అనుకోని అగ్ని ప్రమాదాలు జరిగితే ప్రాణ నష్టం నివారించేందుకు వీలుగా ఎంట్రీ, ఎగ్జిట్ రెండు మార్గాలు ఏర్పాటు చేయలేదని తెలుస్తోంది. అయితే, మెట్ల మార్గంలో అంతస్తు అంతస్తుకు ఓ కిటికీని ఏర్పాటు చేసి ఫైర్ అని మాత్రం రాశారు. ఆ గూడులో ఏముందో తెలుసుకోవడానికి తలుపు తీయడానికి ప్రయత్నిస్తే తెరుచుకోలేదని మాల్‌కు వెళ్లిన పలువురు పేర్కొనడం కొసమెరుపు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు బుగ్గిపాలు చేసిన వస్త్ర షాపింగ్ మాల్ యాజమాన్యంపై అగ్ని మాపక శాఖ, కుడా, నగర పాలక సంస్థ, పోలీస్ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటారా..? నోటీసులు ఇచ్చి సరిపుచ్చుతారా..? తమకేమి పట్టనట్లు ఉంటారా? అన్నది వేచి చూడాలి.

అగ్ని మాపక శాఖ అనుమతులు లేవు

నంద్యాల చెక్ పోస్ట్ ఏరియా సమీపంలో ప్రారంభించిన 'వస్త్రాలయం' షాపింగ్ మాల్ యాజమాన్యం అగ్ని మాపక శాఖ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్‌ఓసీ) తీసుకోలేదు. బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాలకు తప్పకుండా అగ్ని మాపక శాఖ ఎన్‌ఓసీ తీసుకోవాలి. ఎన్‌ఓసీ లేకుండా బహుళ అంతస్తుల భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వవద్దని 2008-09లో మున్సిపల్ శాఖకు అగ్ని మాపక శాఖ లేఖ రాసింది. నిబంధనల ప్రకారం 25 వేల లీటర్ల సామర్థ్యంలో వాటర్ ట్యాంక్, 15 హెచ్‌పీ పంపు, 9 ఎల్‌పీఎం రెండు పంపులు, ముఖ్యంగా ఎంట్రెన్స్, ఎగ్జిట్ డోర్లతో పాటు, పై అంతస్తుల్లో ఎంట్రీ, ఎగ్జిట్ రెండు మార్గాలు ఏర్పాటు చేయాలి. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాల్సి ఉంది. పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నోటీసు జారీ చేస్తాం. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకుంటాం.

- వై.చిన్న బజారి, ఇన్‌చార్జి అసిస్టెంట్ జిల్లా అగ్నిమాపక అధికారి, కర్నూలు



జిల్లా సాధన కోసం జేఏసీ ఏర్పాటు


సమావేశంలో పాల్గొన్న జేఏసీ నాయకులు

ఆదోని టౌన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆదోని జిల్లా ఏర్పాటు కోసం అన్ని సంఘాలతో కలిపి గురువారం ఒక జేఏసీ ఏర్పాటు చేశారు. కన్వీనర్‌లుగా నూర్ అహ్మద్, కోదండ, గౌరవ సలహాదారులుగా మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, నీలకంఠప్ప, దస్తగిరి నాయుడు, ఆదినారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాయకులు మాట్లాడుతూ ఎటువంటి పరిస్థితులలో అయిన ఆదోని జిల్లా ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జిల్లా ఏర్పాటు కోసం జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ఉద్యమానికి అన్ని వర్గాల వారు సహకారం అందించాలని కోరారు. సమావేశంలో ఎంఆర్‌పీఎస్‌తో పాటు దళిత సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వర్గీకరణ ఘనత కూటమి ప్రభుత్వానిదే

ఆలూరు, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీ వర్గీకరణ పేరుతో మాదిగలను మోసగించారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన వెంటనే వర్గీకరణ అమలు చేశారని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ముత్యాల గాదిలింగ అన్నారు. గురువారం ఆలూరు ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చిత్రపటాలతో ప్రదర్శన చేపట్టారు. నాయకులు ఉచ్చిరంగప్ప, గంగాధర్, మల్లి, గూళ్యం ఎంపీటీసీ మల్లికార్జున, పత్తికొండ డివిజన్ నాయకులు సుధాకర్, హాలహర్వి మండలాధ్యక్షులు మహేష్, కిషోర్, సీనియర్ నాయకులు బాలరాజు, జి.ఎస్.నెట్టికంటయ్య పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు


ఆదోని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు

ఆదోని టౌన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఆదోని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ మైదానంలో ఏర్పాటు చేసిన ఉత్సవ మంటపంలో అమ్మవారు కూష్మాండ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, యువతి, యువకుల నృత్యాలు అందరినీ అలంకరించాయి. ఉత్సవ సమితి సభ్యులు శ్రీనివాస రెడ్డి, కునిగిరి నాగరాజ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

దేవనకొండ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలో మాచాపురం గ్రామానికి చెందిన మోహన్ అనే యువకుడు ఓజీ సినిమా చూసి తిరిగి వస్తున్న సమయంలో జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు. దాంతో ఆ కుటుంబానికి జనసేన నాయకులు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. జనసేన నాయకులు ఉచ్చీరప్ప, చంటీ, బాలు, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దేవీ శరన్నవరాత్రులు

ఆలూరు రూరల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు గురువారం ఆలూరు పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు భేరుండదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, కుంకుమార్చన, మహామంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జనార్ధన్‌శెట్టి, భాస్కర్‌శెట్టి, సభ్యులు విశ్వనాథ్‌శెట్టి, రవి, సుబ్బయ్యశెట్టి, నాగేంద్రశెట్టి తదితరులు పాల్గొన్నారు.

మద్దికెర: మండల పరిధిలోని మద్దికెర, పెరవలి గ్రామంలో శ్రీ రంగనాథస్వామి, నగరేశ్వరస్వామి, చౌడేశ్వరి దేవి ఆలయాల్లో దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా రాజ్యలక్ష్మిదేవి అమ్మవారిని గురువారం కాత్యాయనీదేవి అలంకరణలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వీరయ్య, ముత్యాల రాజశేఖర్, సుంకు రవి, పెద్ద కోట రమేష్ పాల్గొన్నారు.

తుగ్గలి: మండలంలో దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. గురువారం అమ్మవారి దేవాలయాల్లో కొలువదీరిన అమ్మవార్లను కాత్యాయని అమ్మవారుగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. మహిలలు ఉదయాన్నే దేవాలయాలకు వెళ్లి పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.


ఆలూరు: భేరుండదేవి అలంకరణలో దర్శనమిస్తున్న వాసవీమాత


మద్దికెరలో కాత్యాయని దేవి అలంకరణలో అమ్మవారు

మంత్రి దృష్టికి ఆలూరు సమస్యలు


మంత్రి టీజీ భరత్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి

ఆలూరు, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రి టీజీ భరత్‌ను గురువారం సచివాలయంలో ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలూరు ప్రాంతానికి సాగు, తాగునీటి సమస్య పరిష్కారం కోసం వేదావతి ప్రాజెక్టు అవసరమన్నారు. అలాగే కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న రహదారులకు నిధులు మంజూరు అయ్యేలా చూడాలని కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిఆపరు. అలాగే డీఎస్సీ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.

జాగ్రత్తలతోనే తెగుళ్ల నివారణ

దేవనకొండ, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పత్తిపంటలో జాగ్రత్తలు తీసుకుంటే ఎర్ర తెగుళ్ల నివారణ సాధ్యమని ఏరువాక కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త సుజాత, ఏవో ఉషారాణి సూచించారు. దేవనకొండ పరిసర ప్రాంతంలోని రైతు నాగన్న పత్తిపంటను పరిశీలించారు. ఎర్రగా మారిన ఆకుల నివారణకు లీటరు నీటికి 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ తో వారానికి ఒకసారి పిచికారి చేయాలని, ఎకరాకు 10 లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేయాలన్నారు. గులాబీరంగు పురుగు నివారణకు లీటరు నీటికి సైపార్‌మిత్రిన్ 2 యంఎల్, లేదా లంబ్డా సైక్లోత్రిన్ 2 ఎంఎల్ కలిపి పిచికారి చేసి పంటను కాపాడుకోవాలన్నారు.

మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు

వెల్దుర్తి, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మత్తుపదార్థాల జోలికి వెళ్లద్దని సెట్కూరు సీఈవో వేణుగోపాల్ అన్నారు. గురువారం వెల్దుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తుపదార్థాలు వ్యసనం-పర్యవసానాలు అనే అంశంపై అవగాహన కల్పించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మాదకద్రవ్యాల దుష్ఫలితాలు, చెడు అలవాట్ల వల్ల కలిగే నష్టాలను వివరించారు. అబ్కారీ ఎస్ఐ రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ నాగభూషణంరెడ్డి పాల్గొన్నారు.

బన్నీ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి


మాట్లాడుతున్న తహసీల్దార్ శోభాసువర్ణమ్మ

ఆలూరు రూరల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టుశ్రీ మాళమల్లేశ్వరస్వామి దసరా బన్నీ ఉత్సవాలను ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆలూరు తహసీల్దార్ శోభాసువర్ణమ్మ అన్నారు. గురువారం మండలంలోని ముద్దనగేరి, కరిడిగుడ్డం గ్రామాల్లో అక్టోబర్ 2న జరిగే బన్నీ ఉత్సవాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరగట్టు బన్ని ఉత్సవాలోల కర్రల సమరం వద్దు అని, పండగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. బన్ని ఉత్సవాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సేవించి ఉత్సవాల్లో పాల్గొనవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రశేఖర్, ఆర్ఐ బసవన్నగౌడ్, రెవెన్యూ కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'దోచుకోవడం జగన్‌కే తెలుసు '

తుగ్గలి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): అవినీతి పునాదులపై ఆవిర్భవించి దోచుకుని దాచుకోవడమే సిద్ధాంతంగా పెట్టుకున్న వైసీపి అధినేత వైఎస్ జగన్‌కే తెలుసునని టీడీపీ మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు అన్నారు. గురువారం మండల కేంద్రమైన తుగ్గలిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దోచుకోవడానికి కాదేదీ అనే ధ్యేయంగా సాక్షాత్తు కలియుగ దైవం శ్రీవారి ఆలయంలోనే దోపిడీకి యత్నించారనీ వైసీపీ అధినేత వైఎస్ జగన్ రెడ్డి, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిలు దేశంలో ఎన్నడూ లేని విధంగా క్విడ్ ప్రోకో లాంటి వినూత్నమైన పద్దతుల్లో అవినీతికి పాల్పడి దోచుకున్నారన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు వల్లె వెంకటేశ్, చక్రపాణి, క్రిష్ణ, మైరాముడు, సోమశేఖర్‌గౌడు, తిమ్మప్ప, మల్లికార్జున, రంగస్వామి, మల్లయ్య, రామచంద్ర తదితరులు ఉన్నారు.

'వాహనమిత్ర' గడువును పెంచాలి

పత్తికొండ టౌన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఆటో కార్మికులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ప్రకటించిన వాహనమిత్ర గడువును పొడిగించాలని ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు చంద్ర, రాజప్ప, నెట్టికంటయ్య, రంగన్నలు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక రెవెన్యూ అధికారులకు ఆటో యూనియన్ నాయకులు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు వీరేష్‌గౌడ్, హనుమంతు, ఓబన్న పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం

పత్తికొండ టౌన్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకుందామని ఎంపీపీ నారాయణదాసు, ఎంపీడీఓ కవితలు అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పిచ్చిమొక్కలతో చెత్తాచెదారం చేరి అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాన్ని శ్రమదానంతో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పిచ్చిమొక్కలను తొలగించారు. కార్యాలయ ఆవరణమంతా పరిశుభ్రంగా ఉంచేలా ప్రత్యేక కార్యక్రమానికి ।కారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారులు, మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

హుండీ దోపిడీపై విచారణ జరపాలి

పత్తికొండ, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుపతి హుండీ దోపిడిపై విచారణ జరపాలని టీడీపీ మండల కన్వీనర్ కడవల సుధాకర్, సింగిల్ విండో అధ్యక్షుడు చందోలి రంగప్ప, బీటీ గోవిందులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై విచారణ చేసి దేవుడి సొమ్మును రికవరీ చేయాలని హిందువుల మనోభావాలు కాపాడాలని డిమాండ్ చేశారు.

ఇది రైతు ప్రభుత్వం: బైరెడ్డి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

మద్దికెర సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని, రైతుల కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం మాజీ జడ్పీటీసీ సభ్యుడు జమేదార్ రాజన్నయాదవ్, మాజీ ఎంపీపీ జమేదార్ నీలకంఠ రాయుడు కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న బైరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. ఉల్లి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే కాకుండా హెక్టారుకు రూ.50వేలు పరిహారం ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అభివృద్ధి చెందకపోగా.. విధ్వంసంలో ముందుందన్నారు. సూపర్‌సిక్స్ పథకాలన్నింటినీ కూడా అమలు చేశారన్నారు. ఈ సమావేశంలో తాలుకా తెలుగు యువత అధ్యక్షులు ఈడిగ చంద్రశేఖర్ గౌడు, టీడీపీ నాయకులు మీసేవా భీమరాజు, మండల టీడీపీ అధ్యక్షులు ఎస్.లక్ష్మినారాయణ, గొడుగు సతీష్ కుమార్, జంబునాథ్ రాయుడు, గుడి ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే చంద్రబాబు ధ్యేయం

● ఎంపీ బస్తిపాటి నాగరాజు


మాట్లాడుతున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు

మద్దికెర, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అభివృద్ధే సీఎం చంద్రబాబు నాయుడు ధ్యేయమని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. గురువారం మద్దికెరలో విలేకరులతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహాయా సహకారాలతో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కర్నూలు జిల్లా అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు ఆశిస్సులతో ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. మహిళలు ఉచిత బస్సు సౌకర్యాలు పొందుతున్నారనీ తెలిపారు. మాజీ సీఎం జగన్ ప్రతిపక్ష హోదా అడగడం సిగ్గు చేటన్నారు. ప్రతిపక్ష హోదా ప్రజలు ఇస్తారే గానీ, ఎవరైనా అడిగితే ఇస్తారా అని ప్రశ్నించారు. విధ్వంస పాలన చేసిన వైసీపీని ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారనీ, అయినా వైసీపీ నాయకులకు సిగ్గు లేదని విమర్శించారు. కావాలనే కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలు ఎవరూ కూడా వైసీపీని నమ్మే స్థితిలో లేరన్నారు. మన రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధిపథంలో పరుగులు తీస్తుందన్నారు. పెట్టుబడులు కూడా వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు లక్ష్మినారాయణ, మాజీ సర్పంచ్ లక్ష్మన్న, మాజీ ఎంపీటీసీ శంకర్, అగ్రహారం చౌదరి సాయినగర్ బాబు తదితరులు ఉన్నారు.

ఆదోనిని శ్రీకృష్ణదేవరాయ జిల్లాగా ప్రకటించాలి

ఆదోని అగ్రికల్చర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఆదోనిని శ్రీకృష్ణదేవరాయ జిల్లాగా ప్రకటించాలని కాపు బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రంగస్వామి, ప్రధాన కార్యదర్శి చందం మల్లికార్జున డిమాండ్ చేశారు. గురువారం భీమాస్ హాల్‌లో ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో నాయకులు రామాంజనేయులు, గోపాల కృష్ణ, న్యాయవాది నాగేంద్రయ్య, శేషన్న, భీమ లింగప్ప, పాల రంగన్న, రామకృష్ణ పాల్గొన్నారు.

హనుమన్న సేవలు మరువలేనివి

మద్దికెర, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మదనంతపురం గ్రామానికి చెందిన మండల సీపీఐ సహాయ కార్యదర్శి గుంత హనుమన్న (56) గురువారం అకాల మరణం చెందాడు. ఆయన భౌతిక కాయానికి జిల్లా సీపీఐ మాజీ కార్యదర్శి భీమలింగప్ప, సీపీఐ నాయకులు నబీ రసూల్, మండల సీపీఐ కార్యదర్శి నాగరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బకాయిలు విడుదల చేయాలి

ఆదోని అగ్రికల్చర్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డీఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు దనాపురం ఉదయ్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో నారా లోకేశ్ పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తాము అధికారంలోకి రాగానే విడుదల చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై ఫీజులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నవీన్, వర్మ, కిరణ్, సుకుమార్, సాయిరాజ్, కుమార్, చరణ్ పాల్గొన్నారు.

ఉల్లి పంట వేసిన రైతులకు మాత్రమే ఈక్రాప్ చేయండి

మద్దికెర సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఖరీఫ్‌లో సాగు చేసిన ఉల్లి పంట వేసిన రైతులు మాత్రమే ఈక్రాప్ చేయాలని మండల వ్యవసాయాధికారి రవి తెలిపారు. గురువారం మండల పరిధిలోని మద్దికెర, ఎం.అగ్రహారం గ్రామాల్లో ఉల్లి పంట సాగు చేసిన రైతులను గుర్తించి ఈక్రాప్ చేశారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం గుర్తించి పరిహారం అందేలా చూస్తామన్నారు. మండలంలో ఉల్లి పంట సాగు చేసిన రైతుల వివరాలు జిల్లా అధికారులకు పంపామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ఫక్కీరప్ప, వ్యవసాయ సిబ్బంది ఆనంద్. రేష్మా తదితరులు పాల్గొన్నారు

దాతల సహకారం అవసరం

మద్దికెర సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పెరవలి గ్రామంలో ఎంత ప్రసిద్ధి చెందిన శ్రీరంగనాథ స్వామి దేవాలయ అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని ఆలయ ఈవో ఈరయ్య, దేవాలయ చైర్మన్ పారా రవికుమార్ అన్నారు టీడీపీ నాయకులు మంగళి రంగస్వామి, రామయ్య ఉన్నారు

మాల్స్.. డేంజర్ బెల్స్..!

3వ పేజీ తరువాయి

ఆ భవనాన్ని పరిశీలిస్తే ఫైర్ సేఫ్టీ నిబంధనలు తొక్కేశారు. తమ శాఖ నుంచి ఎన్‌ఓసీ తీసుకోలేదని అగ్ని మాపక శాఖ అధికారులు తెలిపారు. ఫైర్ సేఫ్టీ నిబంధనల ప్రకారం ఫైర్ ఎగ్జిట్‌లు, హైడ్రెంట్‌లు, స్ప్రింక్లర్లు, పంప్ రూమ్‌లు ఏర్పాటు చేయాలి. మాల్‌లోకి వెళ్లేందుకు ప్రవేశ ద్వారం (ఎంట్రెన్స్ మెయిన్ డోర్), బయటకు వెళ్లేందుకు ఎగ్జిట్ డోర్, పై అంతస్తుల్లో ప్రవేశ (ఎంట్రీ), నిర్గమన (ఎగ్జిట్) కోసం వేరువేరు మార్గాలు, భద్రతపై సైనేజ్ బోర్డులు, స్మోక్ అలారం.. వంటివి ఏర్పాటు చేయాలి. అలాగే 500 స్క్వేర్ మీటర్లు దాటిన బహుళ అంతస్తుల భవనాలకు రెండు మీటర్లు వెడల్పుతో మెట్ల మార్గం ఉండాలని ఫైర్ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇందులో మెజార్టీ నిబంధనలు పాటించలేదని, ముఖ్యంగా అనుకోని అగ్ని ప్రమాదాలు జరిగితే ప్రాణ నష్టం నివారించేందుకు వీలుగా ఎంట్రీ, ఎగ్జిట్ రెండు మార్గాలు ఏర్పాటు చేయలేదని తెలుస్తోంది. అయితే. మెట్ల మార్గంలో అంతస్తు అంతస్తుకు ఓ కిటికీని ఏర్పాటు చేసి 'ఫైర్' అని మాత్రం రాశారు. ఆ గూడులో ఏముందో తెలుసుకోవడానికి తలుపు తీయడానికి ప్రయత్నిస్తే తెరుచుకోలేదని మాల్‌కు వెళ్లిన పలువురు పేర్కొనడం కొసమెరుపు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు బుగ్గిపాలు చేసిన వస్త్ర షాపింగ్ మాల్ యాజమాన్యంపై అగ్ని మాపక శాఖ, కుడా, నగర పాలక సంస్థ, పోలీస్ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటారా..? నోటీసులు ఇచ్చి సరిపుచ్చుతారా..? తమకేమి పట్టనట్లు ఉంటారా? అన్నది వేచి చూడాలి.

అగ్ని మాపక శాఖ అనుమతులు లేవు

నంద్యాల చెక్ పోస్ట్ ఏరియా సమీపంలో ప్రారంభించిన 'వస్త్రాలయం' షాపింగ్ మాల్ యాజమాన్యం అగ్ని మాపక శాఖ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్‌ఓసీ) తీసుకోలేదు. బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాలకు తప్పకుండా అగ్ని మాపక శాఖ ఎన్‌ఓసీ తీసుకోవాలి. ఎన్‌ఓసీ లేకుండా బహుళ అంతస్తుల భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వవద్దని 2008-09లో మున్సిపల్ శాఖకు అగ్ని మాపక శాఖ లేఖ రాసింది. నిబంధనల ప్రకారం 25 వేల లీటర్ల సామర్థ్యంలో వాటర్ ట్యాంక్, 15 హెచ్‌పీ పంపు, 9 ఎల్‌పీఎం రెండు పంపులు, ముఖ్యంగా ఎంట్రెన్స్, ఎగ్జిట్ డోర్లతో పాటు, పై అంతస్తుల్లో ఎంట్రీ, ఎగ్జిట్ రెండు మార్గాలు ఏర్పాటు చేయాలి. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాల్సి ఉంది. పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నోటీసు జారీ చేస్తాం. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకుంటాం.

● వై.చిన్న బజారి, ఇన్‌చార్జి అసిస్టెంట్ జిల్లా అగ్నిమాపక అధికారి, కర్నూలు



ఎమ్మిగనూరు

● ఎమ్మిగనూరు ● మంత్రాలయం

నోటీసులు జారీ

పెద్దకడబూరు, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): పెద్దకడబూరులో ఈనెల 16న జరిగిన సర్వసభ్య సమావే శానికి గైర్హాజరైన అధికారులకు నోటీసులు జారీ చేసినట్లు ఎంపీడీవో జయరాముడు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అధికారి నాగరాజరావు ఆదేశాలు జారీ చేయడంతో నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. పంచాయతీ అధికారులు సమస్యలను వదిలేసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండడంతో ఆయన నోటీసులు జారీకి ఆదేశించారని చెప్పారు.

మాజీ ముఖ్యమంత్రిని కలిసిన నాయకులు

గోనెగండ్ల/ నందవరం, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): వైసీపీ గోనెగండ్ల కన్వీనర్, మాజీ ఎంపీపీ వేముగోడు కృష్ణారెడ్డి, నందవరం మండల కన్వీనర్ శివారెడ్డి గౌడ్ గురువారం తాడిపల్లిలో మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. తిరుపతి వెంకటేశ్వరస్వామి ప్రతిమను జ్ఞాపికగా జగన్‌కు అందజేశారు. అనంతరం గ్రామాలలో టీడీపీ పాలనలో ప్రజలు, యువత, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను జగన్ దృష్టికి తీసుకువెళ్లారు.

నూనె గింజల సాగుపై దృష్టి సారించాలి

ఎమ్మిగనూరు రూరల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రైతులు నూనె గింజల పంటసాగును చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి తెలిపారు. గురువారం మండల పరిధిలోని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు నూనె గింజల పంటసాగుపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాఘువేంద్రచౌదరి, ఏడీఏ మహ్మద్ ఖాద్రీ, ఏవో శివశంకర్, హేమలత పాల్గొన్నారు.

బీపీఎస్‌తో మున్సిపాలిటీల అభివృద్ధి

● అసెంబ్లీలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి



ఎమ్మిగనూరు, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): బీపీఎస్‌తో మున్సిపాలిటీల్లో అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి అన్నారు. గురువారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభు త్వంలో అనుమతులు లేకుండా, అక్రమంగా ఇస్టానుసారంగా నిర్మాణాలు చేపట్టి గందరగోళం చేశారన్నారు. దీన్ని సరిదిద్దేందుకు బిల్లు ప్రవేశ పెట్టడం మంచిదేనన్నారు. బీపీఎస్ స్కీం బిల్లు రావటంతో మున్సిపాలిటీల్లో ఆదాయం పెరగటంతో పాటు గ్రోత్ పెరుగుతుందని, దీన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. నాలా చట్టంలో నిబంధనలు సులభతరం చేసే విధంగా ఉండాలని కోరుతున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న బిల్లులను క్షేత్రస్థాయిలో అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వైసీపీ హయాంలో మున్సిపాలిటీల్లోని టౌన్ ప్లానింగ్ సెక్షన్‌ను ఒక రాజకీయ వ్యవస్థగా వాడుకున్నారని ఆరోపించారు.

మాల్స్.. డేంజర్ బెల్స్..!

3వ పేజీ తరువాయి

ఆ భవనాన్ని పరిశీలిస్తే ఫైర్ సేఫ్టీ నిబంధనలు తొక్కేశారు. తమ శాఖ నుంచి ఎన్ఓసీ తీసుకోలేదని అగ్ని మాపక శాఖ అధికారులు తెలిపారు. ఫైర్ సేఫ్టీ నిబంధనల ప్రకారం ఫైర్ ఎగ్జిట్‌లు, హైడ్రెంట్‌లు, స్ప్రింక్లర్లు, పంప్ రూమ్‌లు ఏర్పాటు చేయాలి. మాల్‌లోకి వెళ్లేందుకు ప్రవేశ ద్వారం (ఎంట్రెన్స్ మెయిన్ డోర్), బయటకు వెళ్లేందుకు ఎగ్జిట్ డోర్, పై అంతస్తుల్లో ప్రవేశ (ఎంట్రీ), నిర్గమన (ఎగ్జిట్) కోసం వేరువేరు మార్గాలు, భద్రతపై సైనేజ్ బోర్డులు, స్మోక్ అలారం.. వంటివి ఏర్పాటు చేయాలి. అలాగే 500 స్క్వేర్ మీటర్లు దాటిన బహుళ అంతస్తుల భవనాలకు రెండు మీటర్లు వెడల్పుతో మెట్ల మార్గం ఉండాలని ఫైర్ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇందులో మెజార్టీ నిబంధనలు పాటించలేదని, ముఖ్యంగా అనుకోని అగ్ని ప్రమాదాలు జరిగితే ప్రాణ నష్టం నివారించేందుకు వీలుగా ఎంట్రీ, ఎగ్జిట్ రెండు మార్గాలు ఏర్పాటు చేయలేదని తెలుస్తోంది. అయితే. మెట్ల మార్గంలో అంతస్తు అంతస్తుకు ఓ కిటికీని ఏర్పాటు చేసి ఫైర్ అని మాత్రం రాశారు. ఆ గూడులో ఏముందో తెలుసుకోవడానికి తలుపు తీయడానికి ప్రయత్నిస్తే తెరుచుకోలేదని మాల్‌కు వెళ్లిన పలువురు పేర్కొనడం కొసమెరుపు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు బుగ్గిపాలు చేసిన వస్త్ర షాపింగ్ మాల్ యాజమాన్యంపై అగ్నిమాపక శాఖ, కుడా, నగర పాలక సంస్థ, పోలీస్ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటారా..? నోటీసులు ఇచ్చి సరిపుచ్చుతారా..? తమకేమి పట్టనట్లు ఉంటారా? అన్నది వేచి చూడాలి.

అగ్ని మాపక శాఖ అనుమతులు లేవు

నంద్యాల చెక్ పోస్ట్ ఏరియా సమీపంలో ప్రారంభించిన 'వస్త్రాలయం' షాపింగ్ మాల్ యాజమాన్యం అగ్ని మాపక శాఖ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్ఓసీ) తీసుకోలేదు. నిబంధనల ప్రకారం 25 వేల లీటర్ల సామర్థ్యంలో వాటర్ ట్యాంక్, 15 హెచ్‌పీ పంపు, 9 ఎల్‌పీఎం రెండు పంపులు, ముఖ్యంగా ఎంట్రెన్స్, ఎగ్జిట్ డోర్లతో పాటు, పై అంతస్తుల్లో ఎంట్రీ, ఎగ్జిట్ రెండు మార్గాలు ఏర్పాటు చేయాలి. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాల్సి ఉంది. పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నోటీసు జారీ చేస్తాం.

- వై.చిన్న బజారి, ఇన్‌చార్జి అసిస్టెంట్ జిల్లా అగ్నిమాపక అధికారి, కర్నూలు







నియామక పత్రాలు అందజేత



నియామక పత్రాలను అందజేస్తున్న మంత్రి టీజీ భరత్, రాఘవేంద్ర రెడ్డి

మంత్రాలయం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మెగా డీఎస్సీలో ఎన్నికైన అభ్యర్థులకు నియామక పత్రాలను మంత్రి టీజీ భరత్, టీడీపీ మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి అందజేశారు. గురువారం విజయవాడలో జరిగిన మెగా డీఎస్సీ నియామక పత్రాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని కర్నూల్ జిల్లాలోని మంత్రాలయం నియోజకవర్గంలోని అభ్యర్థులకు అందజేశారు.

అన్ని రంగాల్లో రాణించాలి

ఎమ్మిగనూరు, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): కమ్మరులు అన్ని రంగాల్లో రాణించాలి కమ్మరి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ పార్వతి అన్నారు. గురువారం పట్టణంలోని విశ్వబ్రాహ్మణ కార్యాలయంలో కొత్తగా ఎన్నికైన తాలుకా అధ్యక్షుడు జాలవాడి శ్రీనివాసులు, కమిటీ సభ్యులను ఆమె సన్మానించారు. గౌరవ అధ్యక్షుడు గువ్వలదొడ్డి శ్రీనివాసులు, రవికుమార్, రామాచారి, కార్యవర్గ సభ్యులు సూర్యనారాయణ, ఉరుకుందు, రమేష్ ఆచారి, గోరంట్ల ఆచారి, నాగరాజు, రామాంజనేయులు, వెంకటేశ్, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

రేపు మెగా జాబ్ మేళా

కోసిగి, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కోసిగిలోని మౌంట్ కార్మెల్ హై స్కూల్‌లో శనివారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు టీడీపీ నాయకులు రాకేష్ రెడ్డి, రాజారెడ్డి తెలిపారు. గురువారం టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్తురెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు పల్లెపాడు రామిరెడ్డి ఆధ్వర్యంలో జాబ్‌మేళా ఏర్పాట్లను పరిశీలించారు. పాఠశాల కరస్పాండెంట్ జోజీ, ప్రిన్సిపాల్ జాన్సన్ బేబీనిను ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఆర్లబండ సింగిల్ విండో చైర్మన్ నాడిగేని అయ్యన్న, టీడీపీ నాయకులు వెంకటేశ్, మాజీ జడ్పీటీసీ రామకృష్ణ, చిన్న తాయన్న, వీరేష్, ఈరయ్య, లక్ష్మిరెడ్డి, తిమ్మప్ప, అర్జున్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదాం

కౌతాళం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కౌతాళం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి జిల్లాలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదామని సర్పంచ్ పాల్‌దినకరన్ అన్నారు. పంచాయతీ కార్యాలయంలో గురువారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ప్రకాశంతో కలిసి పారిశుధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

బాంబ్ స్క్వాడ్ అధికారుల తనిఖీ

మంత్రాలయం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయంలో రోజురోజుకు భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా కర్నూలు నుంచి బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో మంత్రాల యంలో సోదాలు చేశారు. ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి, మంత్రాలయం సీఐ రామాంజులు ఆధ్వర్యంలో మంత్రాలయం మాధవరం ఎస్ఐ విజయకుమార్, హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున స్వామి, లక్ష్మీనారాయణ, రమణ సోదాలు చేశారు.

'అండగా ఉంటాం'

మంత్రాలయం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు ఎటువంటి ఆపద, కష్టం వచ్చినా మాధవరం రామిరెడ్డి కుటుంబం అండగా ఉంటుందని టీడీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి భరోసా ఇచ్చారు. మండలంలోని వగరూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు వీరారెడ్డి తల్లి లక్ష్మీదేవి(60) అనారోగ్యంతో, అదేగ్రామానికి చెందిన కురువ వీరనాగుడు గుండెపోటుతో బుధవారం చెందారు. గురువారం వారి మృతదేహాలకు రఘునాథ్‌రెడ్డి నివాళి అర్పించారు. కల్లుదేవకుంట సింగిల్‌విండో అధ్యక్షురాలు రాగమ్మ, టీడీపీ నాయకులు పవన్‌కుమార్, గోపాల్, లింగప్ప, వీరారెడ్డి తదితరులు ఉన్నారు.

'తప్పుడు ప్రచారం మానుకోవాలి'

గోనెగండ్ల, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): రైతులకు యూరియా కొరత ఉందంటూ వైసీపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారం మానుకోవాలని టీడీపీ మండల కన్వీనర్ తిరుపతయ్యనాయుడు, హెచ్‌కైరవాడి సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, టీడీపీ నాయకులు నజీర్‌సాహెబ్, రమణ, మహల్ రెహంతుల్లా, చంద్రశేఖర్ అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ రైతులకు కావాల్సిన యూరియా అందుబాటులో ఉందన్నారు. నాయకులు మిన్నల్ల, ప్రభాకర్‌నాయుడు, ఫకృద్దీన్, షేక్షావలి, నాగన్న, శ్రీనివాసులు, పెద్దయ్య పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన మురహరి రెడ్డి



జగన్ సమక్షంలో వైసీపీలో చేరుతున్న మురహరి రెడ్డి

ఎమ్మిగనూరు, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరుకు చెందిన బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఆర్ మురహరి రెడ్డి గురువారం విజయవాడలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ సమక్షంలో గురువారం వైసీపీలో చేరారు. వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బుట్టా రేణుక ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. ఆయనతో పాటు ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన బీజేపీ పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్, ఇటీవలే ఎమ్మిగనూరులో వైసీపీలో చేరిన టీడీపీ మాజీ కౌన్సిలర్ మధుబాబు, మల్లికార్జున జగన్‌తో వైసీపీ కండువా కప్పించుకున్నారు.

ఎస్ఐ శ్రీనివాసులుకు ప్రశంస



ఎస్పీ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎస్ఐ శ్రీనివాసులు

ఎమ్మిగనూరు రూరల్, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు గురువారం ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ నేరాల తగ్గుముఖంపై కృషి చేయడంతో ప్రశంసా పత్రం అందజేసినట్లు తెలిపారు. డీఎస్పీ భార్గవి ఆధ్వర్యంలో మండలంలో నేరాలను మరింత తగ్గించేందుకు కృషి చేస్తామన్నారు.

కోసిగి: కోసిగిలోని సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు నరసప్పకు గురువారం కర్నూలు ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసాపత్రం అందుకున్నారు. డీఎస్పీ భార్గవి, కోసిగి సీఐ మంజునాథ్‌లు ఎస్ఐ హనుమంతరెడ్డి, పోలీసు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

ఎమ్మిగనూరులో సినీ నటి సందడి



'కాసం ఫ్యాషన్స్' షోరూంను రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తున్న సినీ నటి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న నిధి అగర్వాల్

ఎమ్మిగనూరు, సెప్టెంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రముఖ సినీ నటి నిధి అగర్వాల్ గురువారం ఎమ్మిగనూరులో సందడి చేశారు. పట్టణంలోని శివసర్కిల్‌లో ఏర్పాటు చేసిన 'కాసం ఫ్యాషన్స్' 21వ స్టోర్స్‌ను ప్రారంభించేందుకు ఆమె ఎమ్మిగనూరుకు వచ్చారు. షోరూంలో జ్యోతి వెలిగించి స్టోర్స్‌ను ప్రారంభించిన నిధి అగర్వాల్ దుస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిధి అగర్వాల్ మాట్లాడుతూ అధునాతన కలెక్షన్స్‌తో నిత్యనూతన వెరైటీలతో కాసం ఫ్యాషన్స్ పేరుగాంచిందన్నారు. ఆమెను చూసేందుకు వచ్చిన జనాన్ని ఆనందపరిచేందుకు కొద్దిసేపు డ్యాన్స్ చేసి అభివాదం చేశారు. అలాగే పలువురు యువకులకు సెల్ఫీలు ఇచ్చారు. అనంతరం కాసం షాపింగ్ మాల్ డైరెక్టర్లు నమశ్శివాయ, కాసం మల్లికార్జున్, కాసం కేదరినాథ్, కాసం శివప్రసాద్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో గత ఐదేళ్లగా ప్రజల మన్ననలు పొందుతూ ఇప్పటి వరకు ఏపీ, తెలంగాణలో 21వ స్టోర్‌ను ప్రారంభించామన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన మా సంస్థలో 150మందికి ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. కాసం ఫణి, కాసం సాయి కృష్ణ, యాంసాని ప్రవీణ్, అరుణ్ కుమార్, విశాల్, వరుణ్, కార్తీక్, స్థానిక నాయకులు వై కుమార్ గౌడ్‌తో పాటు పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



